The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu Newspaper for H. E. H The Nizam Dominions

గోలకొండ పత్రిక

౧౦౨౫ | ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) THURSDAY 16-11-33

ఒక వారము తరువాత ప్రాతప్రతిక కోరినచొ వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ | శా. శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ కార్తీక బ॥౧౪ గురువారము ౧౨-౨-౧౩౪౩ ఫ | సంచిక ౫౩

మొగలాయి కాలపు ప్రతికాపద్ధతి

మొగలాయి పరిపాలనములో కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్రములలో నానాస్థలములందు జరుగువిషయములు మూడు సాధనములద్వారా తెలియుచుండెను. అందు (౧) వాఖియా-నవీస్, (౨) సవానెనిగార్, (౩) ఖుఫ్యా-నవీస్ అనుమూడుతరగతులవారును జరిగినదానిని వ్రాసి తెలియజేయుచుండిరి, (౪) హర్కారా (వార్తాహరుడు అని వ్యుత్పత్త్యర్థము, చారుడని రూఢ్యర్థము) అనువాడు చూచినదంతయు సముఖములో ముఖాముఖముగా చెప్పుటయేగాక కొన్ని సమయములలో లిఖితరూపమునను తెలియజేయుచుండెను.

వాఖియా-నవీస్ (కొన్ని సందర్భములలో వాఖయానిగార్ అనియు వ్రాయబడుచుండెను) సవానిదేనిగార్ అనుపదములకు రెంటిని జరిగినవిషయములను కనిపట్టువాడు లేక వ్రాసి తెల్పువాడు అని ఒకటేఅర్థము. అయినను ఆరెండు పదముల అర్థములలో సూక్ష్మభేదము ఉండెను. వాఖియా-నవీస్ అనువాడు రెండవవానికంటె ఎక్కువ క్రమముగా జరిగిన పాలనాసంబంధ విషయములనుకూడ తెల్పుచుండెను, అయితే సవానె-నిగార్ కొన్ని ముఖ్య సందర్భములలో మాత్రము రహస్యముకనుగొని తెల్పువాడై యుండెను. ప్రతి యుద్ధరంగ సేనలోను, ప్రతి రాష్ట్రములోను, ప్రతి పెద్దపట్టణములోను వాఖియా-నవీస్ ఒకడు ఉండెను. సవానె-నిగార్ కొన్ని నిర్ణీత స్థలములలో మాత్రమే, అదియు కొన్నిసమయములలో మాత్రమే ఉండెను. రెండవవాడు గూఢచారి చేయు పనిని రహస్యముగా కనుగొని గూఢచారిగా సందర్భములకై ఉద్దేశింపబడెను (మీరాతె [11 117] ఈ విషయమును సంపూర్ణముగా స్థిరీకరించుచున్నది—

[illegible]

చుండిరి. అయినను వారు (స్థానికాధికారులతో) కలిసియుండుట చేత వచ్చునెడల అనుమానముతో సవానెనిగార్ అనువారు నియమింపబడుచుండిరి. వీరు ఖుఫ్యానవీస్ అనికూడ పిలువబడుచుండిరి. వీరురహస్యముగా మాబాలలోనుండి వార్తలను తెలియజేయవలసియుండెను. రాష్ట్రములలో టపా సౌకర్యములు సరిగానున్నవా లేదాయని గమనించవలసినపని వారికి ఒప్పజెప్పబడినప్పుడు ఈవిషయము బహిరంగమయ్యెను.

ఆదేశసమయమున మూడవతరగతి వార్తాహరులు, అనగా హర్కారాలు లేక నిజముగా ఖుఫ్యా-నవీసులు రాష్ట్రములందు నియమింపబడినారని నాయభిప్రాయము. మానక్కి [11 331] కూడ అట్లే సూచించుచున్నది.

జహాంగీరు చక్రవర్తి తనవద్దకు పర్షియా రాయబారి రావచ్చునని ఊహించి అతనిముందర తన గొప్పతనమును ప్రదర్శించుటకుగాను బహిరంగవార్తాహరులను ప్రతిరాష్ట్రములో నియమించి వారు పంపినని వేదికలను చక్రవర్తి ఆస్థానములో బహిరంగముగా జరుపు ఏర్పాటును చేసెనని జహాంగీరు కాలములోనే వ్రాయబడిన 'బహిరిస్తాని-ఘెయ్‌బి' (పారిస్ మాన్యుస్క్రిప్టు 10¹ ప్ర) అను చరిత్రగ్రంథము దెల్పుచున్నది.

రాష్ట్రీయ బహిరంగవార్తాహరుడు (అనగా వకాయి-నవీస్) అనేకములగు చిన్నచిన్న పరగణాలలో తనకు ప్రతినిధులను నియమించి అచట జరిగినవాటినిగూర్చి వారుపంపిన నివేదికలలో చక్రవర్తిగారు వినుటకు అర్హములైనవాటిని మాత్రము ఏరుకొని రాష్ట్రీయ వార్తాలేఖలో చేర్చి పంపుచుండెను. సూబేదారుయొక్కయు, దివానుయొక్కయు, రాష్ట్ర ప్రధానగర (ప్రాంతపు) ఫౌజ్దారుయొక్కయు, న్యాయస్థానముయొక్కయు, కొత్వాలు చబుత్రాయొక్కయు ఆఫీసులలో అతడు తన గుమాస్తాలను ఉంచియుండెను. వారు ప్రతిదినము ఆయాచోట్లలో జరిగినదానిని ప్రతిరోజునను ఆరోజు సాయంకాలమే వాఖియా నవీస్ గారికి వ్రాసి పంపుచుండిరి. ముఖ్యములైన పరగణాలలో అనేకములలో కేంద్రప్రభుత్వమువారు నేరుగా తమతో సంబంధముగల ప్రత్యేక వార్తాహరులను రాష్ట్రీయవార్తాహరుల పనిపోయిన లేక జాడ తెలియకయున్న, లేక ఉండవలసినచోట లేని ఏపనిమన్నబుదారుల జాగీర్లు సర్కారుకు చెందవలసి యుండునో వాటినిగూర్చి సియాహా (అవర్జా పుస్తకము) లను పంపుటకై నియమించి యుండిరి. (మిరాతె 11. 116 117)

రాష్ట్రీయ రాజప్రతినిధి బహిరంగ దర్బారు జరుపునపుడు వకాయి-నవీసు అచటికిపోయి అచట జరిగినదంతయు వ్రాసికొనుచుండెను. ఈ వార్తాహరుడు వ్రాయు లేఖార్థములు చక్రవర్తిగారికి తెలుపబడుటకు ముందు సుబేదారునకుగాని, లేక యుద్ధరంగసేన విషయములో సేనానాయకునికిగాని తెలుపబడుచుండెను. సవానె-నిగార్ మాత్రము అట్లు చేయుటలేదు.

మాన్యయముతో వాఖియా-నవీసు వారమునకు ఒకసారియు సవానెనిగార్ నెలకు ఒకసారియు జరిగినవాటిని తెలుపవలసినట్లు విధింపబడినది. అందున్నమాటలను బట్టిచూడగా రెండవ అధికారి సూబా మొత్తమునుగూర్చి నివేదించువాడైయుండ మొదటిఅధికారి ఏదో ఒక స్థలమునుగూర్చి మాత్రమే తెల్పువాడైయుండెను.

అనేకరాష్ట్రముల విషయములోను చిన్న సేనలన్నిటి విషయములోను, బఖ్షి అధికారమున్న వాఖియానవీసు అధికారము ఒకరికే ఇయ్యబడుచుండెను.

ఖుఫ్యానవీస్ లేక 'రహస్యలేఖకుడు' వా లా రహస్యముగా పనిచేయువాడు. అతడు స్థానికోద్యోగులతో కలిసి మాట్లాడుటకైనను లేకుండ జరిగినవాటినిగూర్చి రహస్యముగా నివేదించుచుండెను. అతనిపేరైనను తెలియుని ఉద్యోగు ఎందరో ఉండిరి. ఈగూఢచారులన్న జనులందరు అధికముగా భయపడుచుండిరి. వారిఉద్యోగ

ఇప్పటికిని కొన్ని సంస్థానములలో అమలునందు న్నది *(ఆలంగీర్-నామా 1081)

రాష్ట్రములలో నైనను నియమింపబడిన హర్కారాలు అన్నివిధముల వార్తలను వృత్తాంతములను అనూచారయొక్క రాజప్రతినిధికి పంపవలసి యుండెను మరియునాతడు రాష్ట్రీయనివేదికతోకూడ చక్రవర్తి గారి వద్దకు పంపబడుటకుగాను [illegible] జాబులుపెట్టి పంపవలసియుండెను. [illegible] నిగర్ నవా నేవీసు వీరివలెనే హర్కారాలును నాతీంతఫీసులోను యితర ఆఫీసులలోనుకూడ తనప్రతినిధులను ఉంచుచుండెను. ఈముగ్గురు అధికారులకున్న [illegible] అనిఒక [illegible] ఉండెను" (మిరాత్ ఒ ఓ యల్ మాన్యుస్క్రిప్ట్ [illegible] B)

వార్తాలేఖలన్నియు చక్రవర్తి గారి కార్యాలయమందు దారోగా డాక్ చౌకి, (అనగా, టప్పా, వార్తలు—వీటకి సూపరింటెండెంటు) అను అధికారివద్దకు పంపబడుచుండెను, అతడు వానిని విప్పకయే చక్రవర్తి గారి కందజేయుటకై వజీరుకు యిచ్చుచుండెను. ఈనాల్గువిధముల వార్తా హరోద్యోగులున్న వారికంటె పైయధికారియు వారి రక్షకుడునునగు దారోగాఅను అధికారి ఆజ్ఞల ప్రకారము నడచుచుండిరి కొన్ని సమయములలో ఎరాజప్రతినిధికైనను కోపమువచ్చి తానుండుచోటినుండి తనపై విరుద్ధ నివేదికనుపంపిన వార్తాహరుని అవమానించి కొట్టనుకూడ కొట్టవచ్చును అప్పుడు దారోగా తనక్రింది ఉద్యోగియగు ఆవార్తాహారుని పక్షమునజేరి తప్పుచేసిన రాజప్రతినిధికి శిక్షను విధింపజేయవచ్చును ఔరంగజేబుకాలములో వార్తాహార శాఖయొక్క ప్రధానాధికారి ఎక్కువపలుకుబడి గలవాడై గొప్ప విశ్వాసపాత్రుడైయుండెను ఎందువల్లననగా ఔరంగజేబు చారులను తనకండ్లకును చెవులకును సమముగా భావించుచుండెను, ఈవిషయమున హమీదుద్దీన్ యొక్క "అహకాము ఆలంగీరి' లో విచిత్రములైన ఉదాహరణ లీయబడియున్నవి ఆగ్రంథమును నేను 'ఔరంగజేబుకథలు' [Anecdotes of Aurangzeb] అనుపేరుతో ఇంగ్లీషు భాషలోనికి తర్జుమా చేసియున్నాను (చూ 61, 62, 64, 65)

మాన్యుయల్ పేజీలు [illegible] లో క్రొత్తగా నియమింపబడిన వాఖయ-నవీసుఅను అధికారికి ఈక్రిందిసలహా యీయబడి యున్నది —

"నిజముచెప్పుడు [illegible] చక్రవర్తి [illegible] ప్రజను [illegible] [illegible] [illegible] రెండువిధముల [illegible] యుండును [illegible] పుస్తకమును వాటివాటికి తగినస్థానములలో నుంచుట [illegible], తెలివిని వివేకమును ఉపయోగింపుము పెద్ద పెద్ద అధికారులుండుచోట్లలో నిషిద్ధకృత్యములు చేయబడుచుండును [illegible] వాటినిగూర్చి నిజముచెప్పినచో ఆఅధికారులకు అవమానము చేయబడును [illegible] [illegible] గలుగును కాబట్టి [illegible] యజమానికి [illegible] నిషిద్ధక్రియలొనరింప బడుచున్నవి వాటిని నిలిపివేయ వలసినది, అని చెప్పవలెను. అతడు మీరలు జవాబిచ్చుచో [illegible] [illegible] [illegible] చూపించి బెదరించవలెను అప్పుడు [illegible] స్వామికి తెలియును అప్పటికిని అమర్యాదను అపి [illegible] [illegible] చక్రవర్తి గారికి తెలుపు [illegible] [illegible] స్వామికిని [illegible] [illegible] పచ్చింతుకొనవచ్చును

* రహస్యముగా వార్తలను కనుగొని వచ్చువారిని [illegible] [illegible] అయినను మాన్యుయల్ పేజి [illegible] లో [illegible] పర్చా-నవీసు వేరు

ప్రతినిధులయందు [illegible] [illegible] వంశములను [illegible] [illegible] [illegible] [illegible] పరిపాలించిన [illegible] [illegible]

"వాఖయానవీసు [illegible] ఒకసారి [illegible] [illegible] హర్కారాలు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] (వారములలో పంపబడవలసిన వాటిని [illegible] రెండుసార్లు, ఇంతేగాక అవసరమైనవాటిని (తక్షణమే పంపవలెను"

అయితే గుజరాతు ౧౮వ శతాబ్దిలో ఈ పత్రములనన్నిటిని రాష్ట్రీయ రాజప్రతినిధియొక్కయు దివానుగారియొక్కయు పత్రములతోను ఖజానానిలవయొక్క రోక్కపు లెక్కలతోను కలిపి వారములకొకసారి పంపుట ఆచారముగా నుండెను (మిరాత్ ౹ 11 117)

(యదుసాధన సర్కారుగారి 'మొగలాయి పరిపాలనము అను గ్రంథమునుండి')

పల్లెటూరి ప్రజలనివేదనము

టప్పాలేమిచే కష్టము

దొండపాడు (వెంకటనర్సింహాపురము)

(మా విలేఖరి)

౧౧-౪-౧౯౪౩

దొండపాడు గ్రామమునకు "వెంకటనర్సింహాపురము" ని మరియొక పేరు గలదు. ఈ గ్రామము హుజూరునగరము తాలూకా నల్లగొండజిల్లాలో గలదు. ఇది పూర్వము యిజారా గ్రామముగ నుండినందుచే దీనికి యిజారాదారులు గలరు. పూర్వము సుమారు ఏబది సంవత్సరముల క్రిందట ప్రప్రథమమున యిజారాదారులలో నొకరగు వెంకయ్య అనువారు నిర్జనప్రదేశమైన దీనిని గ్రామనిర్మాణము చేయుటకై నిజాం సర్కారువారిచే యిజారాగ పొందిరి. వారు స్వధనమును వ్యయపరచి బ్రిటిషు ప్రాంతమందుండు రైతులను సేద్యము చేయుటకు తీసుకొనివచ్చి రైతులకు స్థలములు మొదలగు వసతుల నొసంగి గ్రామనిర్మాణము చేసిరి. పూర్వమొకప్పుడు యిది జనుల ఉనికిపట్టయి మధ్యకాలమున నిర్జనప్రదేశమై జంతుజాలములకు నివాసమై తిరిగి గ్రామముగ నేర్పడినదని యిచ్చటి వాడుక —

వ్యవసాయ పరిశ్రమ వాణిజ్యములు

ఈ గ్రామమునకు యిరువైపుల బ్రిటిషు ప్రదేశములు బహుసమీపములో నున్నవి. ఈ గ్రామములో నివసించు కర్షకులు యెక్కువమంది బ్రిటిషుప్రాంతముల నుంచి యిచ్చటికి వలస వచ్చినవారు. ప్రతికర్షకునికి కొద్దిగనో గొప్పగనో భూమి గలదు. ఇచ్చట పలురకముల పంటలు పెట్టెదరు. విశేషముగా వేయుచేనగ జొన్న సజ్జ ప్రత్తి మున్నగు ధాన్యములు పండుచున్నవి. కర్షకులకు వ్యవసాయమునందు ఎక్కువ శ్రద్ధ యుండుటచే విద్యయందు నిర్లక్ష్యము. విద్యాగంధము లేమిచే అహంభావత్వము నొందు ఆదరణగౌరవములు జూచుట ఎఱుంగరు.

ఇచ్చట రమారమి [౩౦] ముప్పది వర్తకుల కుటీరములు గలవు. ఒకప్పుడు వర్తకమునకు ముఖ్యస్థలముగా యుండిన జగ్గయ్యపేట అనుదూరములోపల యుండుటచె ఎగుమతి దిగుమతులు పేటనుండి జరుగుచుండును.

ఈ గ్రామమునకు వెలుపల యీ సంవత్సరమున నొక ఫాక్టరీనిర్మాణము జరుగుచున్నది. ఇందు ప్రత్తి వేరుశెనగ పొట్టునుదీయు మూటలను పప్పునుండి నూనెదీయుమరలు అమర్చబడునని గ్రామస్థులు ఉవ్విళ్లూరుచున్నారు.

టప్పా లోపము

మహోఘనతవహించిన నిజాం ప్రభువుగారి కటాక్షముచేత ఇచ్చట ప్రాథమికోన్నత పాఠశాలయు రక్షకభటుల ఠాణాయు, సుంకపుచౌకీ మొదలగునవి గలవు. ఇవన్నియుండినను "తపాలాఫీసు" లేకుండుటవలన లేనిదివమువల కొఱవి హీనముగ నున్నది.

ఈ గ్రామమున జరిగిన జనాభా లెక్కలను బట్టిచూచినచో మిరియందల ఇండ్లును రమారమి మూడు వేల జనసంఖ్యయును గలవు. ఇంతమంది జనులుగలచోట తపాలాఫీసు లేకుండుటయు, గ్రామవాసులెవరు నేటివరకు తపాలాఫీసుకొరకు ప్రయత్నించకుండుట శోచనీయము. ఈ గ్రామమునకు ఉత్తరములు ఇతర ప్రదేశములనుండి రావలెనన్నచో తాలూకా ముఖ్యస్థానమగు హుజూరునగరములోని పోస్టాఫీసు మీదుగ తపాలావాడు వెలకు ఒకపర్యాయము లేఖలను కట్టకట్టుకొని తెచ్చియుచ్చును. తపాలాబంట్రోతు అనుగ్రహము ఏమాత్రము లేనిచో గ్రామస్థుల క్షేమలేఖలు బట్వాడాకులగుట కెట్టి సందేహము లేదు. ఇక రాజకీయోద్యోగస్థులు ఉత్తరములు నిచ్చటికి [౩] మూడు మైళ్ల దూరములో "...చెరువు" గ్రామమునయున్న బ్రాంచి తపాలాఫీసునుండి ప్రత్యేకవార్తాహరుల ద్వారా తెప్పించుకొనుచున్నారు. ఎట్లైనను [illegible] గ్రామములో తపాలాఫీసు లేనందువలన ఉత్తరములు [illegible] కాలమునకు చేరుట దుస్తరము [illegible] హుజూరునగరము జిల్లా కొద్దిస్థానమునకు [illegible] వారికి బహుదూరమునను బ్రిటిషు సరిహద్దునను ఉన్నది. మరియు ఇది హుజూరునగరము తాలూకాలోగల గ్రామములో కెల్ల పెద్దగ్రామమని పేరువహించుటయే గాక వర్తకమున్నది గనుక సాధారణముగా జరుగుచుండుటయు పోర్టీలు, కక్షలు మున్నగువానికి పేర్వడినది. మరియు ఈ గ్రామమునకు నలువైపుల వాగులున్నందున వర్షాకాలములో ఈ గ్రామము ఆడుసు అవరించియున్నది. మార్గము సంకటమును ప్రయాణము చేయుట దుస్తరము. ప్రయాణసౌకర్యములు రోడ్లు మున్నగునవి ఎవ్వియును లేవు. ఇట్టిదాని యగుటచే అధికారులు యీ గ్రామమునకు వచ్చుటకు వెరతురు. పశ్చిమకైన అధికారుల దర్శనము అపూర్వము. ఇట్టి సంకటస్థలమున తపాలాఫీసు లేకుండుటవలన ఉద్యోగస్థులకెంత ఇబ్బందులగుచుండునో ఆలోచింపుడు —

పాఠశాల

ఈ గ్రామమున రాజకీయ ప్రాథమికోన్నత పాఠశాల సుమారు ఏబదిరెండు వత్సరముల క్రిందట స్థాపించబడెను. ఇంతకాలము గడచినను పాఠశాలలో బాలురుగాని బోధకులుగాని మేజాలు కుర్చీలు బెంచీలు, మున్నగు ఆసనములు మరియు పరికరము లెవ్వియులేవు.

చారిత్రిక ప్రదేశములు

ఈ గ్రామమునకు సరిహద్దున రెండు మైళ్ల దూరములో పుణ్యనదియగు కృష్ణవేణి ప్రవహించుచున్నది. మరియు గ్రామమునకు రెండు మైళ్ల దూరములోపల "బుగ్గ" "నేరేడిజలము" అను రెండు చూడదగిన తావులు గలవు. (౧) నేరేడిజలము నేరేడిచెట్టు మానుకొట్టులోగల జలము నేరేడిజలమని పిలువబడుచున్నది. ఇందు సర్వకాలములందు నిర్మలమైన త్రావుటకు యోగ్యమగు నీరుండును. ఇది నాపరాళ్ల మధ్యన అడవి ప్రదేశములో గలదు. గాన బాటసారులు ఇందుగల జలమును త్రాగి దప్పిక దీర్చుకొని నేరేడుచెట్టుక్రింద విశ్రాంతి గైకొని పోవుచుందురు. పూర్వము శ్రీరామచంద్రుడు దండకారణ్యమున సంచరించుచుండ సీతాదేవికి దప్పికయగుటచె ఏ పై ప్రజ్వలించినను ఏరు గావరానందున అప్పుడు శ్రీరాముడు ఆమెయొక్క దాహము దీర్చుటకై తనబాణముచే పాతాళము నుండి గంగనురప్పించెనని" జనప్రతీతి. (౨) బుగ్గ — ఇది రెండు నాపరాళ్ల మధ్యన గలదు. ఇందులను రెండుబండల సందునుండి బుడబుడ చూడ వెలుపలికి వచ్చుచుండును. ఈ జలమంతయు కాలువగా నేర్పడి కృష్ణవేణిలో గలియుచున్నది. శ్రీరాముడు దండకారణ్యమున సంచరించుచుండ, సీత ఋతుమతి యయ్యెను. ఆ స్నానము కొరకు జలమును గానక ఎచ్చటను లభించనందున అప్పుడు దశరథతనయుడు తన బాణములచే పాతాళమునుండి గంగను రప్పించెనని యిచ్చటివారలు చెప్పుచుందురు.

దేవాలయములు

ఈ గ్రామమునకు వెలుపల రెండు పురాతన దేవాలయములు గలవు. అందులో నొకటి విష్ణ్వాలయము రెండవది శివాలయము. విష్ణ్వాలయము జీర్ణస్థితియందుండ సుమారు ఏడు సంవత్సరముల క్రిందట గ్రామస్థులు చందాపూర్వకముగ ధనము ప్రోగుచేసి ఆలయమును బాగుచేసి ఉద్ధరించిరి. ఇప్పుడు దీనికి నిత్యనైవేద్యము జరుపబడుచున్నది. ముంచిలో చెప్పిన తీరున శివాలయము మాత్రము యథారీతిన జీర్ణావస్థయందే యుండి శిథిలమగుచున్నది. దేవాలయములను జూచినచో ఓరుగల్లులోని దేవాలయములు ఓరుగంటి ప్రతాపరుద్రుని కాలములో నిర్మింపబడినవేమోయని సందేహము గలుగుచున్నది. అందులకు నిదర్శనమేమనగా శివాలయములో నొక శిలాశాసనము గలదు. దానిపైగల అక్షరములు సక్కగా గానవచ్చుటలేదు. అయినను శాసనముపైగల అక్షరములచె నైనంతవరకు విదితము కాగలందులకై నిట వ్రాయబడినవి.

శిలాశాసనము

"స్వస్తిశ్రీ ౧౨౩౩ విరోధికృతు సం॥ కార్తీక బ॥ ౧ గురువారా న్వగమన్యహా మండలేశ్వర కాకతీయ ప్రతాపరుద్ర మహారాజు రాజ్యముచేయుచుండగాను . . . . . . శ్రీ చెన్నమల్లి అనంద తా రాచ్యూ భోగధారపోసెను"

గష్తీ ౫౩ యొక్క ఆటంకము

ప్రభువుగారికి మనుమడు పుట్టినందుకు ఆనందము తెల్పుటకు అనుమతి అవసరమగుట.

మహారాజ మాన్యరాజప్రాజితులైన మహారాజశ్రీ మండలాధిపతిగారికి ప్రజాహిత సమితి కార్యదర్శియగు ఊటుకూరు వేంకట రామారావు — శ్రీ శ్రీ ప్రభువుగారికి మనుమడుదయించినందుకు బహిరంగసభ ఆనందమును తెల్పుటకు

విజ్ఞప్తి. మా యేలికయగు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి మనుమడు కలిగినందున మా ఆనందమును వెలిబుచ్చుటకున్ను మా భరతఖతల్లీఖాన్ గారికి ఆయురారోగ్యాభివృద్ధికై భగవానుని ప్రార్థించుటకున్ను ఒక బహిరంగసభ చేయ ౧౦ జూన్ ౧౯౪౩ ఫసలీన నిర్ణయించినాము. గష్తీ ౫౩ ననుసరించి తమతో విన్నవించుకొనుచున్నాము. త్వరలో ఉత్తరువిప్పించ ప్రార్థన

ఇట్లు విన్నవించువిధేయుడు
వెంకట రామారావు
కార్యదర్శి

ప్రభువుగారి జన్మదినోత్సవము

క్యాతూరులో జరుపబడుట

(మా విలేఖరి) క్యాతూరు

అలంపూరు తా॥ క్యాతూరులో మహోఘనత వహించిన శ్రీ శ్రీ శ్రీ నిజాము ప్రభువుగారి జన్మదినోత్సవము క్యాతూరు గ్రామాభివృద్ధి సంఘము పక్షమున ౨౯ జూను శుక్రవారమునాడు అలీజనాబు తహసీలుదారు (అలంపూరు) గారి అధ్యక్షతక్రింద జరుపబడెను. ఊరంతయు శుభ్రపరచి వీథులన్నియు జెండాలతోను తోరణములతోను అలంకరింపబడియుండెను. వీథులలో ముఖ్యమగు స్థలములయందు అందమైన కమానులు కట్టబడి వాటిపై "సుస్వాగతము, నిజాముప్రభువు దీర్ఘాయుష్మంతుడగుగాక మీర్ ఉస్మాన్ అలీఖాన్ కుజై" అను ఈనాటి వాక్యములు వ్రాయబడియుండెను. ఉత్సవమునకై అలంపూరునుండి అలీజనాబు మునసబు, ముజిస్ట్రేటు, పోలీసు, డాక్టరు, హెడ్మాస్టరు, మరియు వకీళ్ళు, బాలభటసంఘమువారు మరియితరులు సుమారు నూటయేబది మంది అలంపూరు మరి ఇతర గ్రామములనుండి వచ్చియుండిరి. సుమారు నాలుగుఘంటలకు ప్రభువుగారి పటము ఊరేగింపబడెను. అటుపిమ్మట అలీజనాబు తహసీలుదారుగారి అధ్యక్షతక్రింద శ్రీయుత సురవరం రంగారెడ్డిగారి కాంపౌండులో సభ జరుపబడెను. బాలభట సంఘమువారిచే కొన్ని మధురమైన కీర్తనలు పాడబడెను. పిమ్మట అలీజనాబు మునసబు డాక్టరు, హెడ్మాస్టరు మరి ఇతరులు నిజాము ప్రభుగారి యొక్క ప్రశంసనీయమైన గుణరత్నములను వర్ణించుచు ఉపన్యాసములిచ్చిరి. బీదవారికి ధాన్యపుభిక్ష పెట్టబడెను. తరువాత సంఘముపక్షమున అధ్యక్షులవారికి మరియు సభకు దయచేసిన మహాశయులకు కృతజ్ఞతావందనము లర్పింపబడి సుమారు ౭ గంటలకు సభ ముగింపబడెను.

మద్యపాన నిషేధ ప్రబోధము

(పదిరి, కృష్ణశాస్త్రిగారు)

బ్రహ్మహత్యా సురాపాన స్వర్ణస్తేయ గురుతల్పగమన ములును మఱియు తదాసక్త సాహచర్యమును బంచమహాపాతకములని ప్రసిద్ధిఁజెందియుండుట జగద్విదితము వీనిలో మద్యపానము రెండవదగుట మిగతమూఁడు పాతకములకన్న నిది మహాపాతకమని స్పష్టముగా దెలియుచున్నది. ఐనను పంచమహాపాతకములనుండి తక్కిన నాలుగు పాపములను చేయుటలోనే జేసిన్వాఁడైన హీనలాభముండిన నుండవచ్చును గాని మద్యపానమున మాత్ర మిహపరలోకములయందు మిక్కిలి యధో,, దెంటికిఁ జెడినరేవణ'' గతివలెఁ గతి సంప్రాప్తమగును ఇట్టి మద్యపానాసక్తి మన భారతసోదర సోదరీమణులందును ముఖ్యముగా నాంధ్రయువతీ యువకులందును నింకను విస్మృతముగాకుండుట కడుంగడు శోచనీయము సర్వజననింద్యా కారణమును, సర్వానర్థదాయకమునగు నీమద్యపానమేఁగదా యీక్రింది యష్టములకు మూలము

సీ॥ ధనమెల్లఁబోవ వృథావ్యయంబొనరించి
దారిద్ర్యమొసగ మద్యంబెగాదె
అభిమానధనుడుగా నలరుయశస్వి
నిస్త్రపుగానొనర్ప మద్యంబెగాదె
నిత్యసత్యవ్రత నిరతుడౌసుకృతి
నసత్యుఁగాజేయ మద్యంబెగాదె
తనప్రాణపదమైన వరుసకొంతైన
దాసుగాజేయ మద్యంబెగాదె

తే॥ గీ॥ ఇట్టిదుష్కృత్య పుంజంబులెల్లనిడు
మద్యపానేచ్ఛదన మదిమరచిదర్మ
శీల, మూన్నత్యవ్రతనిష్ఠ, స్నేహాములను
నిలుపుకొనవిచో జనవినిందితుడుగాదే॥

మఱియు,

ఎ॥ శృంగారతనువు కృశింపజేయుచునుంట
భూతంబటన్న నశ్వరమెదీని
కోపభావునిజేసి సత్పురుషదరగింప
మృత్యువటన్న వసత్యమగునె
గురుతల్పగమనాది ఘోరకర్మముజేయు
బ్రహ్మహత్యయటన్న భ్రాంతియగునె
నిఖిలబాధలకుబన్నిన గీముగుచునుంట
నిరయంబటన్న నన్ృతమ్మగునె

గీ॥ భువనములన రోగలగూల్పుభూత
మృత్యు, బ్రహ్మహత్యా మహాదార
కములుగాన మగిడినింకేమి
నావలెవర మునపు

అన్నలారా!

పైన జేర్కొనిన నష్టములును తుదకెకాలమరణమును గలుగుటయేగాక మద్యపానాభిరతున కెటుల తనయభివృద్ధిని నిరోధింపఁబడుచున్నదో సావధానముగా చిత్తగింపుడు

సీ॥ కలుషవార్నిధి వెడగడగుసాహసనకు
కంచావలగ్నమౌ గ్రావమిదియె
కలుముల చెలియని కొయ్యమదఁజేర
నడ్డంబునుండిన కవాటంబునిదియె
శాస్త్రసన్మార్గ సంచారపొందని కాల
దలిగినలోహ శృంఖలమునిదియె
విజ్ఞానధనమును వెదకెడుజన్ముజాల
గ్రసియించగాంధాంధ కారమిదియె

తే॥ గీ॥ కోపమున కొటపట్టుపాపములపుట్టు
విహపరసుఖంబులకు పట్టువహహా
యెట్టిలింజనింనో మద్యంబటెల్ల
జనులకొంపలకుగాల్చు కలిచేతికోరవియనగా॥

అయ్యయో! వివిధములగు నష్టపరంపరలకోట పట్టైన యీమద్యపానమును త్యజింపకుండుట పరమాశ్చర్యకరము చ బుగాముల గూర్పు, పుణ్యవధు
మెల్లనశింపగజేయు సౌఖ్యనష్టా
కణాసైవనలభింపను, నికొయ్యపశ్చాప
కరాత్మజాది పో
షణము దలంపనీమని
చారనడామువటంచున్నట్టి దు
ర్గుణములజాపినం బిదిన
గోరదుమద్యమదెట్టిసౌఖ్యమో

కావున నోసోదర సోదరీమణులారా!

కడు దుర్గుణములపుట్టువగు నీమద్యపానము విశ్వైనము మానవున్న మీరుభరతమాతను కళంకమొపాదించిన వారుగారా! వివేకనిధులు మిమ్ము నిందింపరా! మీకొంపలు గుల్లకవిల చునా కాననోయయ్యలారా! యాశ్వయుడొసగిన మీవిజ్ఞానమును కొంత నీటుపై వృద్ధిస్పుడు యత్తిద్యగె విషమివ పరిణామేమృతోపమ్'' యనినటుల త్రాగుడుమానుట మొదటెంత కష్టతరముగానున్నను పిదప సుఖదాయకమే యగునుగాన ,,పశ్చాత్తాపేన శుద్ధ్యతి'' యనుప్రకారము పూర్వాచరిత పాపములకు వగచి యికపైనను యీదుర్భర మద్యపాన పిశాచమును మీజ్ఞాన మంత్రముచే వదలించుకొని యెడతెగని సౌఖ్యములకు పాత్రులగుడు మీధనముల గోలుపోకుడు, మీకుటుంబముల నిలుపుకొని మీయశమునకు వన్నెదెండు దీర్ఘాయుష్మంతులై భరతమాతనుద్ధరింప సమర్థులుగండు ఇంతే నాతుది కోరిక

త్వరపడుడు
వెల స్వల్పము

ఉపయోగింపుడు
ఫలమధికము

శ్రీకృష్ణాసోపు ఫ్యాక్టరి నిజాం సబ్బు

బహుమతి చీటీలు అదృష్టమును పరీక్షించుడు

దేశబంధువులారా!

దేశబంధువుల లాభమునకుగాను మేము మాయొక్క ప్రసిద్ధికెక్కిన నిజాంసబ్బు డబ్బాలలోను పుడాలలోను క్రిందవ్రాసిన వివరము ప్రకారం బహుమతిచీటీలు వుంచియున్నాము సదరు మా నిజాంసబ్బు ఖరీదుచేసి అదృష్టపరీక్షయు లాభమును పొందుడు నకిలి సబ్బులవలనకల్గు నష్టమునుండి తప్పించుకొనుటకుమాత్రమే యీపద్ధతి అవలంభింపబడినది దేశీయులారా దేశవస్తువులయందు ప్రీతిగలవారై దేశీయఫ్యాక్టరిలను ప్రోత్సాహింపుడు లాభమునుమంచి మా నిజాంసబ్బుచు పొందు తరుణమును పోనీక మా నిజాంసబ్బును ఖరీదుచేసి చేయపనులను ప్రోత్సాహింపుమరని కోరుచున్నాము మా నిజాంసబ్బు మహాఘనతజెందిన శ్రీనిజాం రాష్ట్రమందంతటను బరోడాదేశమందును ప్రసిద్ధినొంది చాలయెక్కువగ వాడబడుచున్నది మా నిజాంసబ్బు హైద్రాబాదు సికింద్రాబాదులలో చిన్నపెద్ద దుకాణములలో అమ్మబడుచున్నది. వెల పూడా ౧ కి రు॥ ౦౹-౼ డబ్బా ౧ కి రు॥ ౦౹౽-౼ ఖరీదు యీధరలు కేవలం హైద్రాబాదు సికింద్రాబాదు నిమిత్తమే ప్రతి పూడాడబ్బాలో మూడుజోళ్ళ బిళ్ళలు వుండును దేశప్రియులును దేశభక్తులును యీ లాభకరమయిన సమయమును పోగొట్టరని నమ్ముచున్నాము

బహుమతుల చీటీల వివరము

౧	తిరగతి	బహుమతిచీటి	రు॥	౧౦/౦/౦
౨	,,	,,	,,	౫/౦/౦
౩	,,	,,	,,	౩/౦/౦
౪	,,	,,	,,	౨/౦/౦

పయిన వ్రాసిన బహుమతిచీటీలు నిజాంసబ్బు యొక్క డబ్బాలలో నయినను పూడాలలోనయినను వెళ్ళినచో దయచేసి సికింద్రాబాదు మాదుకాణములో తెచ్చియిచ్చిన చీటీలో వ్రాసిన పైకము యివ్వబడును మా నిజాంసబ్బు డబ్బాలపయినను పూడాలపయినను (N S) అనుముద్ర వుండును బాగుగా చూచుకొని ఖరీదుచేయవలయును యీబహుమతి చీటీలపయిన కాశేరుక్రిష్ణయ్య తెలుగు దస్కతువుండును లేనిచో బహుమతులియ్యబడవు

మేనేజింగ్ ఏజంటు, **షేక్ చాందు**
ప్రొప్రైయిటర్సు.

కాశేరు క్రిష్ణయ్య అండ్ బ్రదర్సు

౧౯౦౦, మహంకాళి గుడివీధి, సికింద్రాబాదు-దక్కను

వజీరుగారికి ముల్కీలమొఱ

,,తమ విధేయులను సేవకులు, తమప్రజలైన్న హైద్రాబాదు ముల్కీలు'' మ ఘ వ నిజాం ప్రభుత్వమునందు మంత్రిశిరోధ్యక్షులగు మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదర్ గారికి యీక్రింది విజ్ఞప్తిని సమర్పించుకొని యున్నారు

,,అనేకులు అన్నివిధముల తగిన ముల్కీలు తమ ప్రభువుగారికిని తమ రాష్ట్రమునకును సేవజేయుటకు అవకాశముల నకోరి వివిధ ప్రభుత్వశాఖల అధ్యక్షులను ఆశ్రయించునపుడు ఒకచోటినుండి మఱియొకచోటికి తఱుమబడుచున్నారు తమ విధేయులగు దరఖాస్తుదారులను మేము ఈమధ్య మ ఘ వ నిజాం ప్రభువుగారు ముల్కీలనే నియమింపవలసినట్లు ఖాయముచేయు జారిచేసియున్న ఫర్మానుచే ధైర్యముపొంది ఆముల్కీల దుఃఖములను శ్రీవారికి వినయపూర్వకముగా తెలుపుటకు అనుమతి గోరుచున్నాము

ప్రభుత్వమువా రంగీకరించినట్టి బ్రిటిషు, యూరపీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయముల నుండి సాధారణ విద్యయందును వృత్తివిద్యయందును గొప్పగొప్ప సనదులను సంపాదించియున్న ముల్కీలు తమ జీవితమునందు ఎంతోగొప్ప కార్యములను చేయవలసినట్టి కాలము నంతయు నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు ప్రయత్నించుచును అనిరుద్యోగము రాష్ట్రముయొక్క రాజకియార్థిక పరిస్థితులలో చేయు దుష్ప్రతిఫలములను గమనించుచును గడుపుచుండ బ్రిటిషిండియాలో నందు అనేక విశ్వవిద్యాలయములలో ఏదో ఒకదానినుండి అప్పుడే క్రొత్తగా వెలువడినట్టియు ఈ చెప్పిన ముల్కీలకంటె తక్కువ విద్యయు అర్హతయు గలిగినట్టియు, ఇచటి ప్రభువుగారియందు అనురాగముగాని ఈసంస్థానమందు శాశ్వతమైన శ్రద్ధగాని లేనట్టియు గైరుముల్కీలు ప్రతిరోజున్న నిజమైన హైదరాబాదీయులని మోసముగా ఏదో ఒక ప్రభుత్వశాఖలో ప్రవేశ పెట్టబడుచున్నారు. ఇది శ్రీవారికి తెలిసిన ఆశ్చర్యమున్ను మనస్సుకు కష్టమున్ను కలుగగలవు. ముల్కీసనదు నొకదానిని చూపుట ఆచారముగా నున్నను అది పట్టి బూటకమై ఉద్యోగములోనున్న గైరుముల్కీలలోనే ఒకరు సంతకము చేసిన నామమాత్రపు సనదు నొకదానిని చూపించి మోసముచేయుచున్నారు.

ఏశాఖయందుగాని ఉద్యోగములు కాళీయగుచో అవిషయము చెప్పినట్లు విను అసమర్థుడగు గైరుముల్కీయొకడు లభించునంతవరకు అతి రహస్యముగా నుంచబడుచున్నది ఏశాఖయొక్కగాని అధ్యక్షుడు తాను స్వయముగా కాళీని భర్తీచేయుటకు ధైర్యము చాలియుండని సంధర్భములో కాళీయైన ఉద్యోగమునుగూర్చి ప్రకటన చేయబడును. అయినను ఆకాళీ అంతకుపూర్వమే భర్తీ చేయబడియుండును. ఈతమాషా ముల్కీయువకులకు మాకు ఆశపుట్టించుటకును ప్రజలకు ఆయాశాఖల పరిపాలనా న్యాయము చక్కగా జరుగుచున్నదనియు నమ్మకము పుట్టించుటకును చేయబడుచున్నది. అకౌంటెంటు జనరలుగారి ఆఫీసుసందలి పత్రముల నన్నిటిని పరిశీలనగా చూచినయెడల ఇటువంటి క్రూరమైన, అన్యాయమున్ను, సిగ్గుమాలిన, పక్షపాతములున్ను కనబడగలవు. అనేక సందర్భములలో ఎవరోకొందరు అదృష్టవంతుడగు గైరుముల్కీలకు చోటుచూపించుటకుగాను ఉద్యోగములు క్రొత్తగా ఏర్పడుచున్నవి వారికందరికిని అలవన్సులు ఉండనే యున్నవి.

ప్రభుత్వము సాధారణ విద్యాశాఖయందు వృత్తి విద్య యందును గొప్ప డిగ్రీలుపొందిన ముల్కీలకు వారికి తగినంత కంటె తక్కువజీతములుగల ఉద్యోగములను కాదనుండి ఆ ప్పుడు సమయము లోరే కాని లోపము లేకుండుట సమయము దుటకు జరిగినది చెప్పుటకే అవసరపడుచున్నది చదువుకొన్నవారు అటువంటి సాధారణము ఒప్పుకొనవలసి వచ్చినది ఇటువంటి విధములగు ఉద్యోగములను రాకపోవుటకు వీరు ఎన్నడో ప్రభుత్వ ఉద్యోగములకు రాజీనామా నిచ్చుటకు సిద్ధముగానుండియు బయటి ముల్కీలు దొరికిరి గల వారి మాటయెట్లైనను పై సంగతము చేయవలెనన్న ఉద్యోగ నిబంధనలు అటువంటి ఉద్యోగులను ఉన్నవి.

ఉద్యోగమిచ్చు అధికారము విభాగముయందీయబడిన ఒక ష్టిక్ బ్యూన్ ఎన్నుకొనుటకు ముఖ్యముగా సహాయము చేసినట్లు ఒక ముల్కీ నకు ఒప్పజెప్పబడియుండుట దురదృష్టము ఈ అధికారము గైరు ముల్కీలు ఎక్కువగానుండు మాకు తెలిసిన అధికారులకు విభాగము చేయబడియున్నది ఇట్టి కారణమునుండి ఉద్యోగ నిబంధన లన్నియు అతిక్రమింపబడుచున్నదన్న ఆశ్చర్యముండునా?

ఉద్యోగము చాలించుకొనవలసియుండు వయస్సు పొందిన అధికారులకు ప్రతిసంవత్సరము ఉద్యోగకాలపరిమితి హెచ్చు చేయుటగమనించుచున్నాము చాలించుకొన్న రిటైర్డు ఉద్యోగులు కొంతకాలమునకు మాత్రముని ౫ ఏండ్లు అనుకొందము అధికారము తీయబడి కాలపరిమితి ముగిసినపిమ్మట ప్రతిసంవత్సరము ఒక్కొక్క ఏడుగా ఉద్యోగకాలము పెంచబడుటయు చూచుచున్నాము దీనిఫలముగా యువకులకు క్రింది ఉద్యోగములనుండి పైకివచ్చుటకు అవకాశము లేకుండపోవుచున్నది అవసరమైన విద్యాసంబంధములగు అర్హతలును కొద్ది అనుభవముగల యువకులు పరిపాలనా యంత్రము నడిపించుటలో వయస్సుదాటినవారికంటెను ఎక్కువ ప్రయోజకులనియు విజయవంతులనియు ఇతరదేశముల లోని అనుభవము తెలిపినది, ఉద్యోగులు పనిసరిగా చేయునదియు లేనిదియు అనుభవము నుబట్టి మాత్రమే గాక దురుసుదనమును ఎట్టియు సాహసమును బట్టియుకూడ యుండును

సర్కారు కొలువులనుంచి సర్కారుకు కంట్రాక్టులున్ను ఇతరవిధములగు సర్కారు సంబంధములగు జీవనోపాయము లున్ను చాలామట్టుకు గైర్ముల్కీలకు ప్రత్యేకింపబడుచున్నవి అనగా సంస్థానములో సంపాదింపబడిన సొమ్ము సంస్థానము నకు వెలుపల ఖర్చుచేయబడు చున్నదన్నమాట ఇందుకు ఆర్థికముగా నంచినికొని యాపద్ధ తప్పక సంస్థానమునకు పెద్దనష్టము వచ్చును

సర్కారువారు కొలీ ఉద్యోగములకు భర్తీ చేయుటకు ౫ విధములగు అభ్యర్థులను గ్రహించుచున్నారు (౧) పొలిటిక్ పొందినవారు (౨) అప్పుతీసికొన్నవారు (౩) సివిలు సర్వీసువారు (౪) ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు (౫) ఇతర విశ్వవిద్యాలయ విద్యార్థులు మరియు ఆయాశాఖ లలో పనిచేయుచుండి అర్హతగలిగినవారు ఉద్యోగ నియామకములు జేయునపుడు గైర్ముల్కీలయెడ పక్షపాతము చూపకుండుటయెడల స్కాలర్షిప్పులు పొందినవారికి సివిలు సర్వీసువారికి అప్పు పొందినవారికంటెను ఇంగ్లండునుండి వచ్చిన ముల్కీలకంటెను ఉస్మానియా గ్రాజుయేటకంటెను ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చినందుకు ఎవరికిని కడుపుమంట ఉండదు శ్రీవారు విచారించినచో హైదరాబాదీ యువకులు గానుండుట యువకుని సర్కారు అభిమానపాత్రుని గా చేయుటకుబదులు అనర్హునిగా జేయుచున్నదని తెలిసికొనగలరు

అప్పుపొందినవారి యొక్కయు ఇంగ్లండునుండి విద్యార్జించివచ్చిన ఇతరముల్కీలయొక్కయు అవస్థ దయనీయముగా నున్నది వారికి తగినన్ని కొలువులు దొరకుటలేదు వారు ఉపయోగించుకొనదగ్గ పరిశ్రమలు ఏవైనను రాష్ట్రములో లేవు సాధారణస్థితిలోనుండు ప్రతిపౌరునికిని గౌరవమైన జీవనోపాయమును సంపాదించుకొనుటకు అవకాశమును కల్పించుట ప్రభుత్వముయొక్క ముఖ్యకర్తవ్యములలో నొకటియని యిప్పుడు నిస్సందేహముగ నిరూపింపబడియున్నది మన ప్రభుత్వము సంస్థానముయొక్క ఆర్థిక స్థితి గొప్పదశకు తెచ్చుటకు వివిధములైన పరిశ్రమలను స్థాపింపగల్గియుండవలసినది, అట్లుచేయుటవలన నూర్లకొలది యువకులకు ఉద్యోగములు కల్పించబడును. రైల్వేలున్ను టంకసాలయుకలిసి నూర్లకొలదిమందికి ఉద్యోగావకాశములు ఇయ్యవచ్చును అయితే మనకు తోచినదేమనగా ఏలనో ప్రభుత్వమువారు అప్పుపొందిన [illegible] చేయునదివీరునగా ప్రతిదేశమాటికి వారికి న్యాయపాలనముగా విద్యజరిపిరి ఇదమనియు అసఫలితము చూపుదు [illegible] తమకాళ్ల లాగుకొనుటకై బెదరించుటతప్ప [illegible] దరఖాస్తుదారులము మేము వినయముతో [illegible] శ్రీవారి హైకోర్టువారిని తీర్పుకలనేనవిగ ప్రార్థించుచున్నాము.

మాలో న్యాయశాస్త్రములో డిగ్రీలను పొందినవారు న్యాయవాదివృత్తిలో చేరుటకున్న అంతరాయములు ఎదుటవారు అధికముగా చేయుచున్నారు, ఇతర రాష్ట్రములలో స్థానిక విశ్వవిద్యాలయముల పట్టభద్రులకే న్యాయవాద వృత్తియందు రిజిష్టరు చేయబడుట సాధారణముగా ఆచారమైయున్నది ఇక్కడ ఈమంచి ఆచారమును ఏల అవలంబించుటలేదో తెలియకున్నది

మహోన్నతవహించిన నిజాం ప్రభువుగారు హైదరాబాదు యువకులు మంచిపౌరులుగా తయారై తమదేశమునకు ప్రభువునకును సేవచేయుటకు తగరీతిగా పొందునను ఉద్దేశ్యముతో ఉస్మానియా విశ్వవిద్యాలయమును స్థాపించినారు అయితే మనకు కలిగిన బాధ ఏమి? ఈ గ్రాజుయేట్లను ప్రోత్సహించుటకుబదులు అమర్యాదలలో జూచుచున్నారు వారికి ఈయబడు ఉద్యోగములు వారి అర్హతకు గాక లేక అవిషయమునకు సంబంధించిన అధికారుల న్యాయబుద్ధికిగాని గౌరవము నిచ్చునవిగా లేవు. సంస్థానమందలి వేలకొలది అండర్ గ్రాజుయేట్ల యొక్కయు మెట్రిక్యులేట్లయొక్కయు స్థితి యింతకంటె హీనముగానున్నది తీవితములుకూడ గైర్ముల్కీలకు యీయబడుచున్నవి ఈ నేరమును రుజువుచేయుటకు మేము అంకెలను నిదర్శనముగా చూపగలము

నిరుద్యోగ సమస్య ప్రమాదకరమగునంత అధికమగుచున్నది మహోన్నతవహించిన ప్రభువుగారు ఈమధ్య ఫర్మానులో తెల్పినట్లు అశాంతి సూచనలు ప్రబలముగుచున్నవి ఒక రాజ్యమందు జనుల ప్రాణశక్తి నంతయు క్రిందనేయు రోగముల యొక్క దుష్టసూచన నిరుద్యోగముకంటె గొప్పదిలేదని నవీన పండితులు చెప్పినారు కనుకనే ఎంతవేగ అవసరము నిఅరికట్టవలసియున్నది ఈసమస్యయంతయు మాకు భక్తి సమస్య మాత్రమేయని కొందరు తమకు నమ్మకము కలిగింపవచ్చును కాని అట్లుకాదు దానివల్ల మనరాష్ట్రమునకు ఏ మోసము గలుగవచ్చునని భయము కలుగుచున్నది ఆమాట అనుకొనగానే మాకు కంపముకలుగుచున్నది ఎంతవల్లనను గా జావమును ప్రబోధించినపుడు తెలివిని పనుపు పెట్టి రుజువు ఏమాత్రము ఉపేక్షింప జనదు

కాబట్టి మేముచనవుకొని యున్నను నిరుద్యోగులైన ముల్కీయువకుల తరఫున శ్రీవారికి ఈమొఱను చేయుటకు ప్రేరితులమైతిమి దేశక్షేమమును శ్రీవారికిగల అభిమానము వలన ప్రభువుగారియందు వారికిగల భక్తికంటె వేరుమాటి లేదు ఈ మొఱలో మేము కొంచెము స్వాతంత్ర్యము పొందినట్లు అంతయు బహిరంగముగా స్పష్టముగా చెప్పినామని మేము వినయపూర్వకముగా ఒప్పుకొనుచున్నాము అయితే ఇప్పుడు ఉన్న స్థితిగతులను బట్టి అసాధారణ ధైర్యమును నిర్మాణమోబముల్ని అవసరము లు కాబట్టి మేముఒకవేళ సంప్రదాయము ఏర్పరచిన హద్దులను దాటినచో మమ్ములను క్షమింపవలసినది అని మేము వినయముగా ప్రార్థించుచున్నాము

శ్రీవారిదృష్టికి మేము మఱియొకవిషయమును తేదలచి యున్నది ఇప్పుడు రెండువందల మందికంటె ఎక్కువ ముల్కీలు తమ ప్రభువుగారికిని దేశమునకును సేవజేయుమని తలంపుతో యూరోపాయందు ఆనేక విద్యలను నేర్చుకొనుచున్నారు! వారు తమదేశమునకు తిరిగివచ్చినతర్వాత ఉద్యోగములు వారికి దొరకనిచో వారిగుండె బ్రద్దలుకాగలదు

మాకష్టనివారణమునకు ఉపాయములను సూచించుటకు సాధ్యమైనంతత్వరలో ఈ ముల్కీసమస్యను విచారించుటకై నమ్మదగిన ముల్కీలు కూడియుండు కమిటీ నొకదానిని ఏర్పరచవలసినదని మేము వినయముతోను గౌరవముగాను ప్రార్థించుచున్నాము మా మొఱలో చెప్పిన విషయములన్నిటిని రుజువుచేయుటకు సాక్ష్యమిచ్చుటకు మేము సంతోషముతో సిద్ధముగానున్నాము అయితే గైర్ముల్కీలు మఱియొకదిగుగా నటించుటకుగాని లేక గైర్ముల్కీలైనను పరవాలేదని తప్పించుకొనుటకుగాని వీలులేకుండునట్లు 'ముల్కీ' యను పదముయొక్క లక్షణమును మార్చుట ఈవిషయము మొదటిమెట్టుగా నుండవలెనని మా గౌరవపూర్వకమైన సూచన

మ. ఘ. వ. నిజాం సంస్థానపు రైల్వే

ప్రకటన

క్రిస్మస్ మరియు సంవత్సరాది సెలవులు—౧౯౩౩-౩౪

చౌకచార్జి రిటర్ను టిక్కెట్లు

